


Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక




బుధవారం 29-04-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 317 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్


# గూగుల్ రాక ఏపీకి గేమ్ ఛేంజర్

## డేటా గేట్‌వేగా విశాఖ: సీఎం చంద్రబాబు

**న్యూస్ డెస్క్, 28 ఏప్రిల్ (ఇది కద నిజం):**ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇదొక మరచిపోలేని రోజని, గూగుల్ సంస్థ రాకతో రాష్ట్ర భవిష్యత్తు పూర్తిగా మారిపోబోతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం జరిగిన సభలో ఆయన ఉద్వేగభరితంగా ప్రసంగించారు.

భారత గ్రోత్ ఇంజిన్‌గా గూగుల్

ఒకప్పుడు కేవలం సెర్చ్ ఇంజిన్‌గా ప్రయాణం మొదలుపెట్టిన గూగుల్, నేడు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజిన్‌గా మారబోతోంది అని చంద్రబాబు కొనియాడారు.



2 లో

# పెట్రోల్ బంకుల్లో కొత్త రూల్స్

## రేషన్ పద్ధతిలో ఇంధనం




2 లో

**న్యూస్ డెస్క్, 28 ఏప్రిల్ (ఇది కద నిజం):** మరోసారి రెండు తెలుగు రాష్ట్రాలను ఇంధన కొరత వేధిస్తోంది. ఒక్కసారిగా డిమాండ్ పెరిగి సప్లై తగ్గడంతో చాలా చోట్ల పెట్రోల్ బంకుల ముందు వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరి ఉన్నాయి. ఇక అనేక ప్రాంతాల్లో పెట్రోల్ బంకుల ముందు నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. ఇంధన నిల్వలు నిండుకుంటున్నాయని, ధరలు సైతం పెరగబోతున్నాయనే ఊహాగానాల నేపథ్యంలో స్టాక్ ఉన్న బంకుల వద్దకు వందల సంఖ్యల్లో వాహనదారులు క్యూ కడుతున్నారు. ఈ వాహనాల రద్దీని నియంత్రించలేక బంక్ యజమానులు చేతులెత్తేసే పరిస్థితి కనిపిస్తోంది.

ఏ వాహనమైనా రూ.1000 ఇంధనమే:

అందుబాటులో ఉన్న నిల్వలను అందరికీ సమానంగా పంపిణీ చేయడానికి పెట్రోల్ బంకుల యజమానులు కఠిన నిబంధనలను అమల్లోకి తీసుకువస్తున్నారు.

# స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యం




- జూలై చివరి వరకు ఎన్నికలు అనుమానం
- జనగణనతో అధికారుల బిజీ షెడ్యూల్
- మే-జూన్ సర్వేతో ఎన్నికలకు ఆటంకం
- ట్రాన్స్‌ఫర్లతో సిబ్బంది దొరకని పరిస్థితి
- స్కూల్స్ ఓపెనింగ్‌తో కొత్త సమస్యలు
- బీసీ రిజర్వేషన్లపై ఇంకా క్లారిటీ లేదు
- ఆగస్ట్-సెప్టెంబర్‌లోనే అవకాశం?
- ఆశావహుల్లో నిరాశ, ఎదురుచూపులు
- స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగింపు


**న్యూస్ డెస్క్, 28 ఏప్రిల్ (ఇది కద నిజం):** తెలంగాణలో గత కొంతకాలంగా వాయిదా పడుతూ వస్తున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. జులై నెల చివరి వరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ లేనట్లేనా అనే సందేహాలు కలుగుతున్నాయి. దీంతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్న ఆశావహ అభ్యర్థులంతా మరికొంత కాలం వేచి చూడాల్సిన పరిస్థితి తప్పదనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రెండు నెలల పాటు జనగణన ప్రక్రియ నిర్వహించడంతోపాటు.. ఉద్యోగుల బదిలీలు కూడా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు తమ విధుల్లో బిజీగా ఉండనున్నారు. దీంతో ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని తెలుస్తోంది.

ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న పాలనాపరమైన ప్రక్రియలతోపాటు.. విద్యా సంవత్సరం మారనున్న నేపథ్యంలో జులై నెల చివరి వరకు స్థానిక ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని అర్థం అవుతోంది. మే, జూన్ నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తెలంగాణలో జనగణన ప్రక్రియను చేపట్టనుండగా.. ఈ ప్రక్రియలోనే మొత్తం అధికార యంత్రాంగం నిమగ్నం కానుంది. మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు తెలంగాణలో ఇంటింటి సర్వే నిర్వహించనుండటంతో జనగణన విధుల్లోనే అధికారులందరూ ఉండనున్నారు.

మరోవైపు.. ఇప్పటికే మే 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎత్తివేసింది. ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగుల బదిలీల ప్రక్రియ మొత్తం మే నెల అంతా కొనసాగనుంది. ఆ తర్వాత మళ్లీ జూన్ 1వ తేదీ నుంచి ఉద్యోగుల బదిలీలపై నిషేధం అమల్లోకి రానుంది. అయితే ఆ లోపు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ అసాధ్యమని స్పష్టం అవుతోంది. అదే సమయంలో జూన్ నెలలో రాష్ట్రంలో స్కూళ్లు తిరిగి ప్రారంభం కానున్నాయి. అడ్మిషన్ల పెంపు, స్కూళ్లను మరింత బాగు చేయడం వంటి కార్యక్రమాలపై రాష్ట్ర విద్యా శాఖ ప్రత్యేక దృష్టి పెట్టనుంది. ఇక ఉపాధ్యాయులు కూడా అడ్మిషన్ పనుల్లో బిజీగా ఉండటం వల్ల స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిబ్బంది కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నాయి.

మిగతాది 2 లో..

# డీ-కంపెనీ కింగ్‌పిన్ సలీం డోలా అరెస్ట్




2 లో

**న్యూస్ డెస్క్, 28 ఏప్రిల్ (ఇది కద నిజం):** ఇంటర్నేషనల్ డ్రగ్స్ మార్కెట్‌లో కీలక సూత్రధారి, అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం అత్యంత సన్నిహితుడు సలీం ఇస్మాయిల్ డోలా ను టర్కీ భద్రతా దళాలు అరెస్ట్ చేశాయి. ఈ మేరకు మంగళవారం ఉదయం అతడిని సీబీఐ అధికారులు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తీసుకొచ్చారు. దాదాపు పదేళ్లుగా భారత ఏజెన్సీలకు దొరక్కుండా తప్పించుకు తిరుగుతున్న ఈ డ్రగ్ మాఫియా డాన్‌ను ఇస్తాంబుల్‌లోని బెయిలిక్దుజు జిల్లాలో నేషనల్ ఇంటెలిజెన్స్ ఆర్గనైజేషన్ అదుపులోకి తీసుకుంది.అయితే, ముంబైలోని బైకుల్లా ప్రాంతానికి చెందిన సలీం డోలా, తొలినాళ్లలో గుట్కా సరఫరా చేస్తూ నేర ప్రపంచంలోకి అడుగుపెట్టాడు.

# నిబంధనలకు 'మానవత్వం' బలి

## అక్క డెడ్‌బాడీని భుజాన వేసుకుని బ్యాంక్‌కు




2 లో

**న్యూస్ డెస్క్, 28 ఏప్రిల్ (ఇది కద నిజం):** లోకంలో రోజురోజుకూ మానవత్వం కనుమరుగవుతోంది. తోటి మనిషికి ఆపద వస్తే అక్కున చేర్చుకోవాల్సింది పోయి.. నిబంధనలపై పేరుతో కొందరు సాధారణ ప్రజలను పాతరేస్తున్నారు. అయితే, అచ్చం అలాంటి ఘటనపై ప్రస్తుతం ఒడిశా లో జరిగిన ఘటనకు అద్దంపడుతోంది. చనిపోయిన సోదరి దాచుకున్న డబ్బు తీసుకునేందుకు ఓ సోదరుడు బ్యాంకుకు వెళ్లగా చెదు అనుభవం ఎదురైంది.

గుండెల్ని పిండేసే వ్యథ..

ఒడిశాలోని కెందుఝర్ జిల్లా మల్లిపోసి గ్రామానికి చెందిన గును ముండా అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె అవివాహిత కావడంతో, ఆమె బాగోగులన్నీ తమ్ముడు జితు ముండానే చూసుకునేవాడు. సోదరి మరణంతో పుట్టెడు దుఃఖంలో ఉన్న జితుకు, ఆమె అంత్యక్రియలను అతి కష్టంతో నిర్వహించాడు. దీంతో అతడి చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితి. అప్పుడే తన సోదరి బ్యాంక్ ఖాతాలో రూ.19,300 ఉన్నాయని గుర్తుకొచ్చింది.

# నేడే పది ఫలితాలు



2 లో

**న్యూస్ డెస్క్, 28 ఏప్రిల్ (ఇది కద నిజం):** రాష్ట్రవ్యాప్తంగా పదోతరగతి విద్యార్థులకు నిరీక్షణ ముగిసింది. పదో తరగతి పరీక్షా ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. నేడు మధ్యహ్నాం 2 గంటలకు హైదరాబాద్‌లోని నాంపల్లిలోని ఎస్ఎస్‌సీ బోర్డు కార్యాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు ఫలితాలను ప్రకటించనున్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు వివిధ కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు.

# తెలంగాణలో అతిభారీ ఉష్ణోగ్రతలు

## ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ




2 లో

**న్యూస్ డెస్క్, 28 ఏప్రిల్ (ఇది కద నిజం):** వాతావరణ శాఖ అంచనాలకు తగ్గట్లుగా ఈ ఏడాది.. తెలంగాణలో ఎండలు మునుపెన్నడూ లేని విధంగా మండిపోతున్నాయి. సోమవారం రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లా మెండోరాలో 46 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదై రికార్డు సృష్టించింది. కేవలం ఒక్క జిల్లాలోనే కాకుండా, రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును దాటడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. అంతకుముందు రోజు కూడా ఆదిలాబాద్, నిర్మల్ వంటి ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 45.5 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ నిప్పుల కొలిమి లాంటి వాతావరణంతో అటు మనుషులు, ఇటు మూగజీవాలు విలవిలలాడుతున్నాయి.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
బుధవారం 29-04-2026

## నిబంధనలకు 'మానవత్వం' బలి
## అక్క డెడ్‌బాడీని భుజాన వేసుకుని బ్యాంక్‌కు



న్యూస్ డెస్క్, 28 ఏప్రిల్ (ఇది కద నిజం): లోకంలో రోజురోజుకూ మానవత్వం కనుమరుగవుతోంది. తోటి మనిషికి ఆపద వస్తే అక్కున చేర్చుకోవాల్సింది పోయి.. నిబంధనలపై పేరుతో కొందరు సాధారణ ప్రజలను పాతరేస్తున్నారు. అయితే, అచ్చం అలాంటి ఘటనపై ప్రస్తుతం ఒడిశా లో జరిగిన ఘటనకు అద్దంపడుతోంది. చనిపోయిన సోదరి దాచుకున్న డబ్బు తీసుకునేందుకు ఓ సోదరుడు బ్యాంకుకు వెళ్లగా చెదు అనుభవం ఎదురైంది.

గుండెల్ని పిండేసే వ్యథ..

ఒడిశాలోని కెందుఝర్ జిల్లా మల్లిపోసి గ్రామానికి చెందిన గును ముండా అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె అవివాహిత కావడంతో, ఆమె బాగోగులన్నీ తమ్ముడు జితు ముండానే చూసుకునేవాడు. సోదరి మరణంతో పుట్టెడు దుఃఖంలో ఉన్న జితుకు, ఆమె అంత్యక్రియలను అతి కష్టంతో నిర్వహించాడు. దీంతో అతడి చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితి. అప్పుడే తన సోదరి బ్యాంక్ ఖాతాలో రూ.19,300 ఉన్నాయని గుర్తుకొచ్చింది. ఆ డబ్బుతో చేసిన అప్పులను తీర్చాలని జితు ముండా ఆశపడ్డాడు.

నిబంధనల పేరుతో బాధితుడికి చుక్కలు..

జితు ముండా సోదరి అకౌంట్‌లోని డబ్బును విత్ డ్రా చేసేందుకు స్థానిక ఒడిశా గ్రామ్య బ్యాంకుకు వెళ్లాడు. దీంతో అక్కడి బ్యాంక్ అధికారులు బాధితుడికి చుక్కలు చూపించారు. ఖాతాకు నామినీ లేరు.. కాబట్టి నగదు ఇవ్వడం కుదరదని చెప్పేశారు. బ్యాంక్ అకౌంట్ ఉన్న వ్యక్తే స్వయంగా రావాలని, ఆమె వేలిముద్ర కావాలని కండీషన్ పెట్టారు. దీంతో జితు ముండా తన సోదరి చనిపోయిందని.. అంత్యక్రియలకు కూడా డబ్బు లేదని.. దయచేసి అర్థం చేసుకోండని వాళ్ల కాళ్లావేళ్లా పడ్డాడు. అయినా బ్యాంక్ అధికారుల మనసు కరగలేదు

సమాధి నుంచి మృతదేహం బయటకు..

డబ్బుల కోసం బ్యాంకు అధికారులు పెట్టిన నిబంధనలతో విసిగిపోయిన జితు, ఇప్పటికే పూడ్చిపెట్టిన తన సోదరి మృతదేహాన్ని సమాధి నుంచి బయటకు తీసి, మళ్లీ బ్యాంకు వద్దకు తీసుకువచ్చాడు. అధికారుల కళ్లముందే మృతదేహం వేలిముద్ర వేయించి తన డబ్బులు తాను తీసుకుంటానని అతను ఆవేదన వ్యక్తం చేశాడు. ఆ దృశ్యం చూసి బ్యాంకు సిబ్బంది, ఇతర ఖాతాదారులు నోళ్లు వెళ్లబెట్టారు. ఈ ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో బ్యాంక్ అధికారుల తీరుపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది. చివరికి పోలీసులు జోక్యం చేసుకుని ఆ డబ్బు అందేలా చూస్తామని హామీ ఇవ్వడంతో జితు ముండా అక్కడి నుంచి వెనుదిరిగాడు.

## పెట్రోల్ బంకుల్లో కొత్త రూల్స్..
## రేషన్ పద్ధతిలో ఇంధనం

న్యూస్ డెస్క్, 28 ఏప్రిల్ (ఇది కద నిజం): మరోసారి రెండు తెలుగు రాష్ట్రాలను ఇంధన కొరత వేధిస్తోంది. ఒక్కసారిగా డిమాండ్ పెరిగి సప్లై తగ్గడంతో చాలా చోట్ల పెట్రోల్ బంకుల ముందు వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరి ఉన్నాయి. ఇక అనేక ప్రాంతాల్లో పెట్రోల్ బంకుల ముందు నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. ఇంధన నిల్వలు నిండుకుంటున్నాయని, ధరలు సైతం పెరగబోతున్నాయనే ఊహాగానాల నేపథ్యంలో స్టాక్ ఉన్న బంకుల వద్దకు వందల సంఖ్యల్లో వాహనదారులు క్యూ కడుతున్నారు. ఈ వాహనాల రద్దీని నియంత్రించలేక బంక్ యజమానులు చేతులెత్తేసే పరిస్థితి కనిపిస్తోంది.

ఏ వాహనమైనా రూ.1000 ఇంధనమే:

అందుబాటులో ఉన్న నిల్వలను అందరికీ సమానంగా పంపిణీ చేయడానికి పెట్రోల్ బంకుల యజమానులు కఠిన నిబంధనలను అమల్లోకి తీసుకువస్తున్నారు. హైదరాబాద్ నగరంలోని పలు బంకుల్లో రేషన్ పద్ధతిని యాజమాన్యాలు అమలు చేస్తున్నాయి. బైక్, కారు, ఇతర భారీ వాహనాలు ఏరకమైనవైనారేషన్ పద్ధతిలో కేవలం రూ. 1000 వరకు మాత్రమే ఇంధనాన్ని ఫిల్ చేస్తున్నారు. ఇక ప్లాస్టిక్ బాటిళ్లు, పెద్ద డబ్బాలు, క్యాన్లలో పెట్రోల్, డీజిల్ నింపడాన్ని నిషేధించారు. అత్యవసర పరిస్థితుల పేరుతో వచ్చే వారికి కూడా ఇంధనం నింపే ప్రసక్తే లేదని బంకు యజమానులు ఖరాఖండిగా చెబుతున్నారు. అయితే చమురు సంస్థలు సరఫరాలో జాప్యం వల్లే ఈసారి ఇంధన కొరత సమస్య ఉత్పన్నం అవుతోందని డీలర్లు ఆరోపిస్తున్నారు. ఓ వైపు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం స్పష్టత ఇచ్చినా ప్రజలు మాత్రం అవసరానికి మించి ఇంధనం కొనుగోళ్లు చేస్తుండటం వల్లే ఈ సమస్య తీవ్రం అవుతోందని అధికారులు చెబుతున్నారు

## స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యం

న్యూస్ డెస్క్, 28 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణలో గత కొంతకాలంగా వాయిదా పడుతూ వస్తున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. జులై నెల చివరి వరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ లేనట్లేనా అనే సందేహాలు కలుగుతున్నాయి. దీంతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్న ఆశావహ అభ్యర్థులంతా మరికొంత కాలం వేచి చూడాల్సిన పరిస్థితి తప్పదనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రెండు నెలల పాటు జనగణన ప్రక్రియ నిర్వహించడంతోపాటు.. ఉద్యోగుల బదిలీలు కూడా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు తమ విధుల్లో బిజీగా ఉండనున్నారు. దీంతో ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని తెలుస్తోంది.

ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న పాలనాపరమైన ప్రక్రియలతోపాటు.. విద్యా సంవత్సరం మారనున్న నేపథ్యంలో జులై నెల చివరి వరకు స్థానిక ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని అర్థం అవుతోంది. మే, జూన్ నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తెలంగాణలో జనగణన ప్రక్రియను చేపట్టనుండగా.. ఈ ప్రక్రియలోనే మొత్తం అధికార యంత్రాంగం నిమగ్నం కానుంది. మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు తెలంగాణలో ఇంటింటి సర్వే నిర్వహించనుండటంతో జనగణన విధుల్లోనే అధికారులందరూ ఉండనున్నారు.

మరోవైపు.. ఇప్పటికే మే 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎత్తివేసింది. ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగుల బదిలీల ప్రక్రియ మొత్తం మే నెల అంతా కొనసాగనుంది. ఆ తర్వాత మళ్లీ జూన్ 1వ తేదీ నుంచి ఉద్యోగుల బదిలీలపై నిషేధం అమల్లోకి రానుంది. అయితే ఆ లోపు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ అసాధ్యమని స్పష్టం అవుతోంది. అదే సమయంలో జూన్ నెలలో రాష్ట్రంలో స్కూళ్లు తిరిగి ప్రారంభం కానున్నాయి. అడ్మిషన్ల పెంపు, స్కూళ్లను మరింత బాగు చేయడం వంటి కార్యక్రమాలపై రాష్ట్ర విద్యా శాఖ ప్రత్యేక దృష్టి పెట్టనుంది. ఇక ఉపాధ్యాయులు కూడా అడ్మిషన్ పనుల్లో బిజీగా ఉండటం వల్ల స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిబ్బంది కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నాయి.

మరోవైపు.. ఇప్పటికే ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించింది. ఈ ఎన్నికలు పూర్తి అయిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారనే ప్రచారం జరిగింది. దీంతో ఆశావహుల్లో ఉత్సాహం పెరిగింది. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు కులగణన లేదా తాజా జనగణన లెక్కలను ప్రామాణికంగా తీసుకోవాలని యోచిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ జనగణన ప్రక్రియ ముగియకుండా ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలా వద్దా అని రాష్ట్ర ప్రభుత్వం అయోమయంలో పడింది.

ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్న వివరాల ప్రకారం.. జూలై నెల చివరి నాటికి రాష్ట్రంలో జనగణన సర్వేతో పాటు ఉద్యోగుల ట్రాన్స్‌ఫర్ల ప్రక్రియ కూడా ఒక కొలిక్కి వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీంతో ఆ తర్వాత ఆగస్ట్ లేదా సెప్టెంబర్ నెలల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే అప్పటి వరకు స్పెషల్ ఆఫీసర్ల పాలనలోనే మండల పరిషత్, జిల్లా పరిషత్‌లు కొనసాగనున్నాయి.

## కుటుంబ వివాదాలతో కేసీఆర్ సతమతం
## మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు



న్యూస్ డెస్క్, 28 ఏప్రిల్ (ఇది కద నిజం): దేశ స్వాతంత్ర్య పోరాటం నుండి నేటి వరకు సేవదళ్ అప్రతిహతంగా తన సేవలను కొనసాగిస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. గాంధీ భవన్‌లో జరిగిన సేవదళ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై, రాష్ట్రంలోని బీఆర్ఎస్ నాయకత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేంద్రంలో ప్రధాని మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణిని సేవదళ్ ఎండగడుతుందని ఆయన పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం దేశంలోని స్వయం ప్రతిపత్తి గల వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. దేశంలో రాజ్యాంగ విలువల రక్షణకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్, నేడు తన కూతురు కవిత అడిగే ప్రశ్నలకే సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నారని మహేష్ కుమార్ గౌడ్ ఎద్దేవా చేశారు.

కుటుంబ వివాదాల్లో కేసీఆర్..

ప్రస్తుతం కేసీఆర్ కుటుంబం సొంత వివాదాలతో సతమతమవుతోందని, వారు ప్రజల సమస్యల గురించి కాకుండా కేవలం పదవుల కోసం పాకులాడుతున్నారని విమర్శించారు. పదేళ్లపాటు బీఆర్ఎస్‌ను ఆదరించిన ప్రజలు, ఇప్పుడు ఆ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని.. తెలంగాణలో బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, ఈ ఘనత (క్రెడిట్) అంతా సోనియా గాంధీకే దక్కుతుందని ఆయన పునరుద్ఘాటించారు. "తెలంగాణ కోసం సోనియా గాంధీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటే.. కేసీఆర్ తన పాలనతో రాష్ట్రాన్ని 50 ఏళ్లు వెనక్కి నెట్టారు" అని మండిపడ్డారు. తెలంగాణ పునర్నిర్మాణం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## చైనాను ముంచెత్తిన భారీ వరదలు



న్యూస్ డెస్క్, 28 ఏప్రిల్ (ఇది కద నిజం): భారతదేశంలో ఎండలు మండిపోతుంటే.. చైనాలో మాత్రం వరదలు ముంచెత్తాయి. భారీ వర్షాలు కారణంగా చైనాలో వరదలు ముంచెత్తాయి. చైనాలోని గ్వాంగ్జీ ప్రావిన్స్‌లోని క్విన్‌జౌలో ఎనిమిది గంటల్లో 273 మిల్లీమీటర్ల వర్షం కురవడంతో రోడ్లు, వాహనాలు జలమయమయ్యాయి.

సోమవారం కేవలం ఎనిమిది గంటల్లో 273 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని... అందులో ఒకే గంటలో 160 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని అధికారులు తెలిపారు. ఏప్రిల్ నెలలో నమోదైన అత్యధిక వర్షపాతం ఇదేనని చెప్పారు. రహదారులన్నీ జలమయం కావడంతో పాఠశాలలు, కాలేజీలు మూసేశారు. ఇక సహాయ బృందాలు రంగంలోకి దిగి సహాయ చర్యలు చేపట్టారు.

తీవ్రమైన వేడి కారణంగా వాతావరణంలో తేమ ఏర్పడడంతో భారీ వర్షపాతానికి ప్రధాన కారణం అని అధికారులు చెబుతున్నారు. తేమ అకస్మాత్తుగా వర్షం రూపంలోకి మారడంతోనే ఇలా సంభవించిందని పేర్కొన్నారు. హిందూ మహాసముద్రం వేగంగా వేడెక్కడం కూడా దక్షిణ చైనాలో తేమను వర్షపాతంగా మార్చినట్లు చెబుతున్నారు.

ఇదిలా ఉంటే భారతదేశంలో మాత్రం ఎండలు మండిపోతున్నాయి. ప్రస్తుతం 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతోంది. ఉదయం నుంచే సూర్యుడు సుర్రుమంటున్నాడు. బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. ఇక మధ్యాహ్నం అయితే భానుడు భగభగ మండిపతున్నాడు. ఉక్కపోత, చెమటతో ప్రజలు అల్లాడిపోతున్నారు. కానీ పొరుగున ఉన్న దేశంలో మాత్రం వరదలు బెంబేలెత్తిస్తున్నాయి.


## పైలట్ రోహిత్ రెడ్డికి బిగ్ రిలీఫ్
## బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు




న్యూస్ డెస్క్, 28 ఏప్రిల్ (ఇది కద నిజం): రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మొయినాబాద్ ఫామ్‌హౌస్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి కి తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయనకు ధర్మాసనం ఇవాళ బెయిల్ మంజూరు చేసింది. ప్రస్తుతం చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న రోహిత్ రెడ్డి, తనపై నమోదైన కేసులో బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి, షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేశారు. దీంతో ఇవాళ ఆయన జైలు నుంచి విడుదలయ్యేందుకు మార్గం సుగమమైంది.

కాగా, మార్చి 14న రాత్రి మొయినాబాద్‌లో రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో పోలీసులు రెయిడ్ చేశారు. పార్టీలో అందరూ డ్రగ్స్, మద్యం తీసుకున్నట్లుగా గుర్తించారు. పోలీసులపై ఫామ్ హౌస్?లో కాల్పులు జరిపినట్లుగా మొహినాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ఐనయిమ్‌ఉద్దీన్ ఫిర్యాదు చేశారు. వారి నుంచి జర్మనీ తయారీ చెందిన రివాల్వర్?ను స్వాధీనం చేసుకున్నారు. ఒక లైవ్ రౌండ్, నాలుగు ఖాళీ కార్ట్రిడ్జ్‌లు సీజ్ చేశారు. పైలట్ రోహిత్ రెడ్డి డ్రైవర్ శరత్ కుమార్ దగ్గర నుంచి కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. భారీగా విదేశీ మద్యం బాటిళ్లు, 48 బీర్ బాటిళ్లు, డాన్ జూలియో, రాయల్ సల్యూట్, చీవాస్, బెల్వెడేర్ వోడ్కా సీజ్ చేశారు. పార్టీకి హాజరైన 10 మంది పురుషులు, ఒక మహిళపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.

## బీఆర్ఎస్ ను ప్రజలు రద్దు చేశారు




న్యూస్ డెస్క్, 28 ఏప్రిల్ (ఇది కద నిజం): బీఆర్ఎస్ పార్టీ వారి కమిటీలను రద్దు చేసింది కానీ తెలంగాణ ప్రజలు ఆ పార్టీనే రద్దు చేశారని ఫిషరీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ కుటుంబ పాలన కోసం కేసీఆర్ ఆరాటపడుతున్నారని, కానీ ప్రజలు ఆయనను, బీఆర్ఎస్ పార్టీని మరచిపోయే రోజు వచ్చిందన్నారు . కేసీఆర్ అంటే ఒక గతమని, భవిష్యత్ తెలంగాణకు రేవంత్ రెడ్డినే ముఖ్యమంత్రి అని మెట్టు సాయికుమార్ జోస్యం చెప్పారు.

# నేడే పది ఫలితాలు

న్యూస్ డెస్క్, 28 ఏప్రిల్ (ఇది కద నిజం): రాష్ట్రవ్యాప్తంగా పదోతరగతి విద్యార్థులకు నిరీక్షణ ముగిసింది. పదో తరగతి పరీక్షా ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. నేడు మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్‌లోని నాంపల్లిలోని ఎస్ఎస్‌సీ బోర్డు కార్యాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు ఫలితాలను ప్రకటించనున్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు వివిధ కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. ఫలితాల విడుదలైన వెంటనే విద్యార్థులు bse.telangana.gov.in, results.cgg.gov.in, manabadi.co.in వెబ్‌సైట్ల ద్వారా తమ మార్కుల మెమోను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.

## గూగుల్ రాక ఏపీకి గేమ్ ఛేంజర్
## డేటా గేట్‌వేగా విశాఖ: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి



గూగుల్‌తో పాటు పోర్టుల రంగంలో దిగ్గజ సంస్థ అదానీ, కమ్యూనికేషన్ రంగంలో అగ్రగామి ఎయిర్‌టెల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు విశాఖలో పెట్టుబడులు పెట్టడం శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు. నిరంతరం కొత్త ఆలోచనలు చేసే ఈ మూడు సంస్థల రాక ఏపీకి ఒక 'గేమ్ ఛేంజర్' అని ఆయన అభివర్ణించారు.

అంతర్జాతీయ డేటా గేట్‌వేగా విశాఖ

తర్లువాడలో ఏర్పాటు కానున్న 1 గిగావాట్ సామర్థ్యం గల ఏఐ డేటా సెంటర్ ద్వారా విశాఖ నగరం ప్రపంచ పటంలో నిలవబోతోందని సీఎం అన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం అంతర్జాతీయ డేటా గేట్‌వేగా మారుతుందని, అనకాపల్లి జిల్లా తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా తరహాలో పారిశ్రామికంగా, సాంకేతికంగా అభివృద్ధి చెందుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "గూగుల్ ఆవిష్కరణలు – ఏపీ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్.. ఈ రెండింటి కలయిక రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుంది" అని వ్యాఖ్యానించారు.

2028 సెప్టెంబర్ నాటికి ఈ డేటా సెంటర్ నిర్మాణం పూర్తి కావాలని, అవసరమైతే రెండు నెలల ముందే పూర్తి చేసేందుకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. జూలైలో భోగాపురం ఎయిర్‌పోర్టును జాతికి అంకితం చేస్తామని, జూన్ 1న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభం కానుందని వెల్లడించారు. తమ ప్రభుత్వం కేవలం వీశీఖలకే పరిమితం కాదని, ఒప్పందాలను కార్యరూపంలోకి తెచ్చి ప్రారంభించడంలో కూడా ముందుంటామని చంద్రబాబు స్పష్టం చేశారు.

## తెలంగాణలో అతిభారీ ఉష్ణోగ్రతలు..
## ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ




న్యూస్ డెస్క్, 28 ఏప్రిల్ (ఇది కద నిజం): వాతావరణ శాఖ అంచనాలకు తగ్గట్లుగా ఈ ఏడాది.. తెలంగాణలో ఎండలు మునుపెన్నడూ లేని విధంగా మండిపోతున్నాయి. సోమవారం రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లా మెండోరాలో 46 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదై రికార్డు సృష్టించింది. కేవలం ఒక్క జిల్లాలోనే కాకుండా, రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును దాటడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. అంతకుముందు రోజు కూడా ఆదిలాబాద్, నిర్మల్ వంటి ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 45.5 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ నిప్పుల కొలిమి లాంటి వాతావరణంతో అటు మనుషులు, ఇటు మూగజీవాలు విలవిలలాడుతున్నాయి.

ఉష్ణోగ్రతలు ప్రమాదకర స్థాయికి చేరుతుండటంతో వాతావరణ శాఖ ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలకు 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప పగటివేళ, ముఖ్యంగా మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావద్దని అధికారులు హెచ్చరించారు. వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువగా ద్రవ పదార్థాలు సేవించాలని వైద్యారోగ్య శాఖ సూచించింది.

## డీ-కంపెనీ కింగ్‌పిన్ సలీం డోలా అరెస్ట్

న్యూస్ డెస్క్, 28 ఏప్రిల్ (ఇది కద నిజం): ఇంటర్నేషనల్ డ్రగ్స్ మార్కెట్‌లో కీలక సూత్రధారి, అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం అత్యంత సన్నిహితుడు సలీం ఇస్మాయిల్ డోలా ను టర్కీ భద్రతా దళాలు అరెస్ట్ చేశాయి. ఈ మేరకు మంగళవారం ఉదయం అతడిని సీబీఐ అధికారులు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తీసుకొచ్చారు. దాదాపు పదేళ్లుగా భారత ఏజెన్సీలకు దొరక్కుండా తప్పించుకు తిరుగుతున్న ఈ డ్రగ్ మాఫియా డాన్‌ను ఇస్తాంబుల్‌లోని బెయిలిక్డుజు జిల్లాలో నేషనల్ ఇంటెలిజెన్స్ ఆర్గనైజేషన్ అదుపులోకి తీసుకుంది. అయితే, ముంబైలోని బైకుల్లా ప్రాంతానికి చెందిన సలీం డోలా, తొలినాళ్లలో గుట్కా సరఫరా చేస్తూ నేర ప్రపంచంలోకి అడుగుపెట్టాడు. ఆ తర్వాత దావూద్ ఇబ్రహీం ప్రధాన అనుచరుడైన చోటా షకీల్‌తో స్నేహం చేసి, నెమ్మదిగా డ్రగ్స్ వ్యాపారంలోకి దిగాడు.

రూ.5000 కోట్ల నెట్‌వర్క్..

సలీం డోలా కేవలం భారత్‌లోనే కాకుండా సౌతాఫ్రికా, మెక్సికన్ కార్టెల్స్‌తో సంబంధాలు కలిగి ఉండి, ఏడాదికి దాదాపు రూ.5,000 కోట్ల విలువైన సింథటిక్ డ్రగ్స్ అందులో ముఖ్యంగా మెఫెడ్రోన్ – ఎండి, ఫెంటానిల్ వ్యాపారాన్ని నడుపుతున్నట్లు సమాచారం. గత కొంతకాలంగా అతడు యూఏఈ కి చెందిన నకిలీ గుర్తింపు కార్డులతో టర్కీలో తలదాచుకుంటున్నాడు. సలీం డోలాపై ఇప్పటికే ఇంటర్‌పోల్ రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసింది. ముంబై క్రైమ్ బ్రాంచ్, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, సీబీఐ గత కొంతకాలంగా ఇతని కదలికలపై నిఘా ఉంచాయి. ఈ మేరకు గతేడాది సలీం డోలా కుమారుడు తాహెర్ డోలాను యూఏఈ నుంచి భారత్‌కు రప్పించడంలో భద్రతా సంస్థలు విజయం సాధించాయి. అతడి ద్వారా లభించిన సమాచారంతోనే సలీం డోలాను టర్కీలో పట్టుకోవడం సాధ్యమైంది.

భారత్‌కు అప్పగింత..

భారత్, టర్కీల మధ్య నేరుగా నేరస్థుల అప్పగింత ఒప్పందం లేకపోయినప్పటికీ, అంతర్జాతీయ సహకారం, రెడ్ కార్నర్ నోటీసు ఆధారంగా అతడిని మంగళవారం ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తీసుకొచ్చారు. దావూద్ ఇబ్రహీం గ్యాంగ్‌కు డ్రగ్స్ వ్యాపారం ద్వారా వచ్చే ఆదాయమే ప్రధాన వనరు. ఇప్పుడు సలీం డోలా అరెస్ట్‌తో ఈ సిండికేట్ ఆర్థిక మూలాలు దెబ్బతింటాయని, ముఖ్యంగా మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తరించిన డ్రగ్ నెట్‌వర్క్‌ను కూల్చివేయవచ్చని అధికారులు భావిస్తున్నారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం



# నెట్ జీరో హెల్తీ క్యాంపస్ దిశగా సమగ్ర చర్యలు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



అనకాపల్లి, ఏప్రిల్ 28: జిల్లాలోని విద్యాసంస్థలు మరియు హాస్టళ్లలో విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు వారి ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ, గిరిజన, బీసీ, మరియు సామాజిక సంక్షేమ హాస్టళ్ల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీడబ్ల్యూఎంఏ (డ్వామా) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "నెట్ జీరో హెల్తీ క్యాంపస్" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. క్యాంపస్‌లలో వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, హరిత వాతావరణం పెంపు వంటి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి విద్యాసంస్థలో మొక్కలు నాటి హరిత వాతావరణాన్ని పెంపొందించాలి.

ప్రతి విద్యాసంస్థ, హాస్టల్‌లో రైన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను తప్పనిసరిగా ఏర్పాటు చేసి వర్షపు నీటిని సంరక్షించాలని, భూగర్భ జలాల స్థాయిని పెంచే దిశగా చర్యలు చేపట్టాలని చెప్పారు.హాస్టళ్లలోని కిచెన్ మరియు స్నానశాలల నుండి వచ్చే నీటిని పక్కదారి పట్టించకుండా, మొక్కలకు మళ్లించడం లేదా పునర్వినియోగం చేసేలా చర్యలు చేపట్టాలి. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి, జిల్లాలోని విద్యా సంస్థలను పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన మరియు పర్యావరణరహితమైన క్యాంపస్‌లుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి సందీప్, డ్వామా పిడి సిహెచ్ నిర్మల దేవి, ఆర్ బ్ల్యూ ఎస్ ఎస్ ఈ నాగేశ్వర రావు, విద్యాశాఖ, గిరిజన, బీసీ, మరియు సామాజిక సంక్షేమ హాస్టళ్ల అధికారులు, ప్రభుత్వ కళాశాల, పాఠశాల ప్రిన్సిపల్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు కమీషన్ పర్యటన...



రాష్ట్ర వ్యాప్తంగా గత 10 నెలల్లో 15 వేల పెండింగ్ ఆర్టీఐ కేసుల పరిష్కారం చేసినట్లు తెలంగాణ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా.జి. చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు.... నల్లగొండ జిల్లా కలెక్టరేట్ లో జరిగిన సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) -2005 అవగాహన సదస్సులో సమాచార కమిషన్ సభ్యులు పివి శ్రీనివాస్ రావు, మోహసినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఆర్టీఐ కేసులను త్వరగా పరిష్కరించేందుకే జిల్లాల పర్యటనలు చేస్తున్నట్లు తెలిపారు.. ప్రభుత్వానికి సంబంధించిన సమాచారాన్ని సామాన్య ప్రజలకు తగిన సమయానికి, పారదర్శకంగా అందించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.. పౌరులు అడిగిన సమాచారాన్ని గడువులోగా అందించాల్సిన భాద్యత అధికారులపై ఉందన్నారు. కమిషన్ లెవెల్ లో దాదాపు 28 వేల కేసుల వరకు పెండింగులో ఉన్నట్లు తెలుపుతూ.. వాటిలో 18 వేల కేసుల హియరింగ్ పూర్తి చేసుకొని 16 వేల కేసులలో ప్రజలకు సమాచారం అందించడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 1.20 లక్షల మంది ప్రజలు ఆర్టీఐ ద్వారా సమాచారం తీసుకుంటు న్నారన్నారని వీటిలో 20 వేల వరకు ఫిటిషన్లు సమాచారం ఇవ్వలేని పరిస్తితుల్లో అప్లికెంట్ అథారిటీల వద్దకు వెళ్తున్నాయన్నారు. 10 నెలల్లో దాదాపు 15 వేల పెండింగ్ కేసులను పరిష్కరించినట్లు పేర్కొన్నారు.

# మందపల్లి శనైశ్చర దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ గా కోటిపల్లి సుబ్బలక్ష్మి నియామకం



కొత్తపేట (ఇది కద నిజం)ఏప్రిల్ 28: చారిత్రక నేపథ్యంగల పురాతన శనీశ్వర క్షేత్రంగా విరాజిల్లుతూ మాజీ కేంద్రమంత్రి వర్యులు ప్రస్తుత గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు ఫ్యామిలీ ఫౌండర్ గా ఉన్న మందపల్లి శ్రీ మందేశ్వర శనైశ్చర స్వామి దేవాలయం ట్రస్టు బోర్డు మెంబర్ గా బిజెపి పార్టీతరపున బిజెపి సీనియర్ నాయకులు కోటిపల్లి వెంకట సుబ్రహ్మణ్యం,సతీమణి శ్రీమతి సుబ్బలక్ష్మి ని నియమించినట్లు ఆలయ ఈవో ప్రకటించారు. కోటిపల్లి సుబ్బలక్ష్మీ సుబ్రహ్మణ్యం నియామకం పట్ల బిజెపి శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పార్టీ ఆదినుండీ బిజెపి లోనే కొనసాగుతూ నమ్మిన పార్టీ సిద్దాంతాలకోసం పనిచేస్తున్నామనీ, పార్టీ గుర్తించి కూటమిలో భాగంగా ఈ బాధ్యతను ఇవ్వడం ఆనందంగా ఉందని, అలాగే ఈ ట్రస్ట్ బోర్డు మెంబర్ గా నియమించిన కూటమి శాసనసభ్యులు బండారు సత్యానందరావు కి, అలాగే ముఖ్యంగా ఈ పదవి కోసం ఎంతో కృషిచేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ బిజెపి పార్టీ నాయకులకు జనసేన, టిడిపి కూటమి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు

# మంగవరం, సత్యవరం గ్రామాల్లో ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీలు




అనకాపల్లి జిల్లా,ఏప్రిల్ 28 పాయకరావుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) లవరాజు మంగవరం గ్రామాన్ని సందర్శించి ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌లో జరుగుతున్న కార్యకలాపాలను పరిశీలించారు. వ్యర్థాల నిర్వహణ, శుభ్రత పనుల పురోగతిపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో స్వచ్ఛ రథం పనితీరును తనిఖీ చేసి ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించాలని సూచించారు.

తరువాత సత్యవరం గ్రామపంచాయతీని సందర్శించిన ఎంపీడీఓ గారు గ్రామంలోని పారిశుధ్య కార్యక్రమాలు, అభివృద్ధి పనుల స్థితిగతులను సమీక్షించారు. గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు.

# ఉత్సవాల విజయవంతం కోసం సకల దేవతలకు ఆహ్వానం

## పెంచలకోనలో బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణం

## కొడిముద్దల కోసం పెద్ద ఎత్తున మహిళలు పోటీ



నెల్లూరు జిల్లా రాపూరు(ఇది కద నిజం):- 'దేవతలారా రారండి పెంచలకోనలో వారం రోజులపాటు అట్టహాసంగా జరిగే బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి." అంటూ సకల దేవతలను ఆహ్వానిస్తూ ఆలయ అర్చకులు ముక్తకంఠంతో వేదమంత్రాలు పటించారు. పెంచలకోనలో శ్రీవారి బ్రహ్మోత్సవాలకు మంగళవారం ధ్వజారోహణం కార్యక్రమానికి వైభవంగా నిర్వహించారు. గరుత్మంతుడి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి ఆలయంలో క్షేత్రోత్సవం నిర్వహించారు. అనంతరం తెల్లని గుడ్డపై పసుపు, గంధం, చందనాదులతో కుంకు మతో ప్రత్యేకంగా తయారు చేసిన గరుత్మంతుడి ప్రతిమను వేదపండితుల మంత్రోచ్ఛరణలతో ధ్వజస్తంభంపై ఎగర వేసి సకల దేవతలకు ఆహ్వానం పలికారు. అనంతరం ఉత్సవ మూర్తులను విశేషంగా ఆలంకరించిన తిరుచ్చిపై కోలువుదీర్చి ఆలయంలో గిరి ప్రదక్షిణ చేశారు. అనంతరం స్వామివారి అలంకార మండపంలో స్నపన తిరుమంజనాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఈవో కోవూరు జనార్దన్ రెడ్డి,ఉత్సవ కమిటీ ఛైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి,పీర్ల సోమయ్య యాదవ్,చీర్ల వెంకటేశ్వర్లు, ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు.

**కొడిముద్దల కోసం మహిళలు పోటీ**

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో జరిగే ధ్వజారోహణనికి ఎంతో విశిష్టత ఉంది. గరుత్వంతండికి పూజలు, అభిషేకాలకు ఉపయోగించిన ప్రసాదాలను స్వీకరిస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం. ఇందులో భాగంగా మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయం వద్దకు చేరుకుని ప్రసాదం కోసం పోటీపడ్డారు.

# 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా ధ్యేయం



విశాఖపట్నం: ఈ రోజు కేవలం విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ప్రారంభం మాత్రమే కాదని, భారతదేశ డిజిటల్ ప్రయాణంలో నూతన అధ్యాయానికి నాంది అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 'భారతదేశ ఏఐ కారిడార్ ను ఉమ్మడిగా నిర్మించడం అనే అంశంపై' గూగుల్ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్ హోటల్ లో జరిగిన భారత్ ఏఐ శక్తి కాంక్లేవ్ లో మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భారతదేశ డిజిటల్ ప్రయాణంలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్ కు ఇది కీలకమైన మలుపు. విశాఖపట్నం.. మనం ప్రేమగా వైజాగ్ అని పిలిచే ఈ నగరం సాధారణ నగరం కాదు. దశాబ్దాలుగా ఇది భారతదేశానికి ఒక గేట్ వేలా పనిచేస్తోంది. భారతదేశంలోని ఖనిజ సంపదను ప్రపంచానికి అనుసంధానించింది. ఈ నగరం ఉక్కుతో నిర్మితమైంది. కానీ ఈ రోజు మనం విశాఖ పునాదులను ఏఐ విప్లవంపై నిర్మించబోతున్నాం. విశాఖ మన దేశ భవిష్యత్తును నిర్మించబోతోందని నేను బలంగా విశ్వసిస్తున్నాను అని అన్నారు.

ఈ సమావేశంలో గూగుల్ క్లౌడ్, గూగుల్ గ్లోబల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాష్ కోలే తో పాటు 49 కంపెనీల ప్రతినిధులు, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# చేనేత జౌళి రంగాన్ని బలోపేతం చేసి ఎగుమతులను ప్రోత్సహించాలి..!

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



కడప, ఏప్రిల్ 28: భారతీయ టెక్స్‌టైల్ రంగాన్ని ప్రపంచ స్థాయిలో బలోపేతం చేయాలంటే జిల్లాలో చేనేత, జౌళి పరిశ్రమలను అభివృద్ధి చేసి ఎగుమతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. టెక్స్‌టైల్ ఎగుమతుల విజన్--2030పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. 2030 నాటికి దేశ టెక్స్‌టైల్ ఎగుమతులను 100 బిలియన్ డాలర్లకు పెంచడం లక్ష్యమని, ప్రస్తుతం 37.76 బిలియన్ డాలర్లుగా ఉన్నాయని తెలిపారు. ఈ లక్ష్య సాధనకు ఉత్పత్తి సామర్థ్యాల పెంపు, కొత్త యూనిట్ల స్థాపన, చేనేత సంఘాల బలోపేతం అవసరమన్నారు.

జిల్లాలో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకొని ఎగుమతుల వృద్ధికి తోడ్పడాలని, కొత్త పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్స్ ఏడి పిచ్చేశ్వర నాయుడు, ఏపీఐఐసి జెడ్ఎం శ్రీనివాసమూర్తి,ఇండస్ట్రీస్ జీఎం చాంద్ బాషా, హ్యాండ్లూమ్స్ ఏడిఓ శేషగిరిరావు,టెక్సానా కంపెనీ హెచ్ఆర్ హరికృష్ణ,ఆదిత్య బిర్లా హెచ్ఆర్ ప్రభాకర్, సంబందిత శాఖలఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీయుడబ్ల్యూజే నేతలు



లింగంపల్లి (ఇది కద నిజం): రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన జి. ముకుందరెడ్డిని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (TUWJ) ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ నేతృత్వంలో సచివాలయంలో జరిగిన ఈ భేటీలో కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని విరాహత్ అలీ కమిషనర్‌ను కోరారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల జీవితాల్లో వెలుగులు.. ఈదరపల్లిలో ఉపకరణాలు పంపిణీ



అమలాపురం (ఇది కద నిజం)ఏప్రిల్ 28: ఏ రాష్ట్రంలో లేని విధంగా వికలాంగులకు పింఛన్లు అందిస్తున్న ఘనత చంద్రబాబుదే అన్నారు అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు.

అమలాపురం నియోజకవర్గంలోని వికలాంగ సోదర సోదరీమణులను అన్ని విధాలా ఆదుకుంటామని, వారి జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. మంగళవారం అమలాపురం రూరల్ మండలం, ఈదరపల్లిలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద వికలాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులకు బ్యాటరీ ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, హియరింగ్ మిషన్స్ (శ్రవణ యంత్రాలు )సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వికలాంగుల పట్ల ఎంతో మానవత్వంతో ఆలోచించి, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన కూటమి ప్రభుత్వం పింఛన్లను పెంచి అందిస్తోందని గుర్తుచేశారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న వికలాంగులందరినీ గుర్తించి, రాబోయే ఆరు నెలల కాలంలో ప్రతి ఒక్కరికీ అవసరమైన ఉపకరణాలను అందజేస్తామని ఈ సందర్భంగా ఆయన కీలక హామీ ఇచ్చారు. వికలాంగులు ఎవరిపై ఆధారపడకుండా, ఆత్మగౌరవంతో బతికేలా చేసేందుకు ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని భరోసా ఇచ్చారని తెలిపారు...

# విశాఖ ఎయిర్‌పోర్టులో హోంమంత్రి అనితకు ఘన స్వాగతం



విశాఖపట్నం,ఏప్రిల్ 28 : సింగపూర్‌లో వారం రోజుల పాటు జరిగిన అధ్యయన పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని రాష్ట్ర హోంశాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత ఈరోజు విశాఖపట్నం చేరుకున్నారు.

ఆమె రాక సందర్భంగా విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో పాయకరావుపేట నియోజకవర్గం, ఉమ్మడి విశాఖ జిల్లా నాయకులు ఘన స్వాగతం పలికారు.మంత్రికి శాలువాలు కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు,రాష్ట్ర నాటక అకాండమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి,రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ బోడపాటి శివదత్,పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్,పాయకరావుపేట మండల పార్టీ అధ్యక్షులు చెంచులపు పద్దు,పాయకరావుపేట పట్టణ పార్టీ అధ్యక్షులు యాళ్ళ వరహాలు బాబు,గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు,కంకిపాటి వెంకటేశ్వరరావు, బొంది కాశీ విశ్వనాథం,గోరింట్ల ఆశ,కలిగట్ల శ్రీను,కొప్పుశెట్టి బుజ్జి,మునిషా బేగం,సియ్యాదుల అచ్చుత్ కుమార్ పార్టీ ముఖ్య నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# కూటమి ప్రభుత్వం లో విద్యకు పెద్ద పీట



కొత్తపేట (ఇది కద నిజం )ఏప్రిల్ 28 : నేటి విద్యార్థులే రేపటి రాష్ట్ర భవిష్యత్తు అని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ భావిస్తున్నారని, అందుకు తగినట్లుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నారన్నారు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు . . యువతకు ఉన్నత విద్య మంగళవారం ఆయన కొత్తపేట విశ్వ కవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూసా1.0 నిధులు రూ.14.44 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. కళాశాల విద్యార్థులతో మాట్లాడి వారికి కావలసిన అవసరాలు తెలుసుకున్నారు. వారు కంప్యూటర్లు కావాలని కోరగా కళాశాల అభివృద్ధి కమిటీతో ఎమ్మెల్యే మాట్లాడారు. రూ. 2లక్షలతో కంప్యూటర్లు కొనుగోలు చేస్తామని అభివృద్ధి కమిటీవారు ఎమ్మెల్యేకు తెలిపారు. అనంతరం రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.45.52 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో ముచ్చటించి ఇంకా ఏయే సదుపాయాలు కావాలో వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కళాశాలలో అంతర్గత సీసీ రహదారులు నిర్మించాలని, డిజిటల్ క్లాస్ రూము కోసం ప్రొజెక్టర్ కావాలని ఎమ్మెల్యేను కోరారు. కళాశాల అభివృద్ధి కమిటీతో మాట్లాడి ఆయా పనులను త్వరలోనే చేపడతామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.






# ఆ హీరోపై అపార అభిమానం!

తెలుగు సినిమా పరిశ్రమలో అదిరిపోయే రేంజ్ క్రేజ్‌ను సంపాదించుకున్న హీరోయిన్లలో అనుష్క శెట్టి ఒకరు. ఈమె నాగార్జున హీరోగా, పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన సూపర్ చిత్రంతో వెండితెరకు పరిచయం అయింది. ఈ మూవీలో ఈ నటి తన అందంతో, నటనతో ఆకట్టుకోవడంతో ఈ చిత్రం తర్వాత ఈమెకు వరుసగా తెలుగు సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. దాంతో ఈమె టాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ స్థాయికి ఎదగడం మాత్రమే కాకుండా అనేక తమిళ చిత్రాల్లో కూడా నటించి అక్కడ కూడా తిరుగులేని నటిగా కెరీర్‌ను ముందుకు సాగించింది.

ఇంత గొప్ప స్థాయిలో సినీ ప్రస్థానాన్ని కొనసాగించిన ఈమె తనకు ఒక హీరో అంటే చెప్పలేనంత అభిమానం ఉందని, ఎందుకు ఆయనంటే అంత అభిమానం అనే విషయాన్ని ఒక ఇంటర్వ్యూలో క్లియర్‌గా వివరించింది. అనుష్క మాట్లాడుతూ: "నేను పూరి జగన్నాథ్ గారి సినిమాతో వెండితెరకు పరిచయం అయ్యాను. నాకు మొదట్లో నటనపై పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. కానీ పూరి జగన్నాథ్ గారు నన్ను 'సూపర్' సినిమాలో తీసుకోవాలని అనుకున్నారు. హీరోయిన్ కావాలనుకునేవారు ఫోటోషూట్లు చేస్తారు అనే విషయం కూడా నాకు తెలియదు.


ఆయన ఒక రోజు ఫోటో ఇవ్వండి అని అడగడంతో నేను పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో ఇచ్చాను. దానికి ఆయన నవ్వుకుని లైట్‌గా తీసుకున్నారు. ఇక నా మొదటి సినిమా విషయంలో నాగార్జున గారి నుండి చాలా సపోర్ట్ లభించింది. నేను ఇండస్ట్రీకి కొత్త, నటన కూడా రాదు. ఆయన ఎంతో గొప్ప సీనియర్ నటుడు అయినప్పటికీ నన్ను అర్థం చేసుకున్నారు. ఆయన అంతలా సపోర్ట్ చేసి ఉండకపోతే నేను ఈ స్థాయిలో ఉండేదాన్ని కాదు. అందుకే నాగార్జున గారు అంటే నాకు ఒక ప్రత్యేకమైన అభిమానం ఉంది," అని అనుష్క చెప్పుకొచ్చింది. నాగార్జున – – అనుష్క శెట్టి కాంబినేషన్‌లో అనేక చిత్రాలు వచ్చాయి. వెండితెరపై వీరిద్దరి కెమిస్ట్రీకి అనేక సందర్భాల్లో మంచి ప్రశంసలు లభించాయి.

# రీ-రిలీజ్‌కి రెడీ అయిన 'కృష్ణ'

మాస్ మహారాజా రవితేజ హీరోగా, త్రిష హీరోయిన్‌గా వివి వినాయక్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం "కృష్ణ". 2008లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సాధించింది. ఇటీవల కాలంలో తెలుగు సినిమాలను రీ-రిలీజ్ చేసే ట్రెండ్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రవితేజ కెరీర్‌లో విజయవంతమైన చిత్రాలలో ఒకటైన "కృష్ణ" సినిమాను కూడా రీ-రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. తాజాగా దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ సినిమాను మే 8న థియేటర్లలో రీ-రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించారు. మరి రీ-రిలీజ్‌లో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభావం చూపిస్తుందో చూడాలి. ఈ చిత్రంలో సాయాజీ షిండే, బ్రహ్మానందం, జయప్రకాష్ రెడ్డి, సునీల్, గిరిబాబు, ముకుల్ దేవ్, సుధ, చంద్రమోహన్, కరాటే కళ్యాణి తదితరులు కీలక పాత్రల్లో నటించారు. సంగీతాన్ని చక్రి అందించారు. బి. కాశీవిశ్వనాథం, డి.వి.వి. దానయ్య సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు.




# లెనిన్ మళ్లీ వాయిదా





అక్కినేని యువ హీరో అఖిల్ అక్కినేని వెండితెరపై కనిపించి దాదాపు మూడేళ్లు కావస్తోంది. 'ఏజెంట్' తర్వాత ఆయన నుంచి మరో సినిమా రాకపోవడంతో అభిమానులు ఆయన సిల్వర్ స్క్రీన్ ప్రెజెన్స్‌ను బాగా మిస్ అవుతున్నారు. ఈ క్రమంలో అఖిల్ నటిస్తున్న తాజా చిత్రం 'లెనిన్' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజాగా ఈ సినిమా విడుదల మరోసారి వాయిదా పడటం హాట్ టాపిక్ గా మారింది.

ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం 'లెనిన్' మే 1న ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. కానీ అదే సమయంలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సినిమా 'పెద్ది' పోటీలో ఉండటంతో చిత్ర యూనిట్ వెనక్కి తగ్గింది. బాక్సాఫీస్ వద్ద అనవసరమైన క్లాష్ వద్దు అనుకున్న మేకర్స్ 'లెనిన్' విడుదలను మే 1 నుండి జూన్ 26కి వాయిదా వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే వాస్తవానికి ఏప్రిల్ 30న రావాల్సిన 'పెద్ది' సినిమా ఆ తేదీ నుండి తప్పుకుంది. దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని జూన్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. 'పెద్ది' జూన్ 25న వస్తుంటే'లెనిన్' మరుసటి రోజే అంటే జూన్ 26న విడుదల కాబోతోంది. అంటే మే నెలలో తప్పుకున్న ఈ పోటీ మళ్ళీ జూన్ నెలాఖరున బాక్సాఫీస్ వద్ద యుద్ధానికి సిద్ధమైంది. కానీ వినిపిస్తున్నటాక్ ప్రకారం జూన్ 26న కూడా లెనిన్ రిలీజ్ వాయిదా వేసే అవకాశం ఎక్కువ ఉందట. మూడేళ్ల నిరీక్షణ తర్వాత అఖిల్ ఈ సినిమాతో గట్టి కమ్‌బ్యాక్ ఇస్తాడని ఫ్యాన్స్ ఎదురుచూస్తుంటే ఇలా వాయిదాల మీదా వాయిదాలు వేయడంతో అక్కినేని అభిమానులు డీలా పడుతున్నారు.

# 'మైఖేల్' సునామీ!

దివంగత పాప్ స్టార్ మైఖేల్ జాక్సన్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ప్రతిష్టాత్మక బయోపిక్ 'మైఖేల్' బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తోంది. విడుదలైన అతి తక్కువ కాలంలోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రికార్డులను తిరగరాస్తూ అంతర్జాతీయ స్థాయిలో సెన్సేషన్ సృష్టిస్తోంది.

ప్రస్తుతం ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా దాదాపు డాలర్.220 (రూ.2000 కోట్లు) మిలియన్ల మార్కుకు చేరువలో ఉండగా, భారత మార్కెట్‌లోనూ మైఖేల్ జాక్సన్‌కు ఉన్న తిరుగులేని క్రేజ్‌ను చాటుతూ రూ.20 కోట్ల భారీ వసూళ్లను సాధించింది. కింగ్ ఆఫ్ పాప్ మ్యూజిక్, ఐకానిక్ డ్యాన్స్ మూమెంట్స్ మరియు ఆయన జీవితంలోని లోతైన సంఘర్షణలను దర్శకుడు ఆంటోనీ ఫుక్వా వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరించడంతో అంతర్జాతీయ ప్రేక్షకులతో పాటు భారతీయ ప్రేక్షకులు కూడా ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతున్నారు. ముఖ్యంగా మైఖేల్ జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ పాత్రలో ఒదిగిపోయిన తీరుపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఆయన బాడీ లాంగ్వేజ్ మరియు డ్యాన్స్ విన్యాసాలు చూస్తుంటే సాక్షాత్తు మైఖేల్ జాక్సనే మళ్లీ తిరిగి వచ్చారా అన్నట్లుగా ఉందని విమర్శకులు సైతం కొనియాడుతున్నారు.

